క్లుప్తంగా

అక్రమ సస్పెన్షన్‌లను ఎత్తివేయాలి



నిరసన కార్యక్రమంలో ఆర్టీసీ ఈయూ కార్యకర్తలు

విజయనగరం అర్బన్: ఆర్టీసీ యాజమాన్యం సర్క్యులర్ నిబంధనలకు విరుద్ధంగా చేసిన కండక్టర్ అక్రమ సస్పెన్షన్‌లను ఎత్తివేయాలని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం స్థానిక డిపో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఏక పక్ష నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ పి.భానుమూర్తి, జిల్లా కార్యదర్శి జి.రవికాంత్, జోనల్ కార్యదర్శి కేవీ రమణ, డిపో కార్యదర్శి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

క్షయవ్యాధి ప్రాణాంతకం కాదు



క్షయ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

విజయనగరం: ముందుగా గుర్తిస్తే క్షయవ్యాధి ప్రాణాంతకం కాదని వైద్యారోగ్యశాఖ సిబ్బంది అవగాహన కల్పించారు. నగరంలోని గాజులరేగ 59వ సచివాలయంలో ఆరోగ్య కార్యదర్శులు, ఏఎన్ఎంలు సంయుక్తంగా క్షయవ్యాధి నివారణపై సోమవారం అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి వ్యాధి ముఖ్య లక్షణాలు, వాటిని నివారించే చర్యలపై వివరించారు. క్రమం తప్పకుండా వైద్యం అందించినట్లయితే క్షయ వ్యాధిగ్రస్తులు ఆరోగ్యంగా జీవించవచ్చన్నారు. వారం రోజుల కన్నా ఎక్కువగా దగ్గు ఉన్నట్లయితే క్షయ నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలని సూచించారు.

సచివాలయ వ్యవస్థతోనే.. గ్రామాల అభివృద్ధి

• జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



నూతన సచివాలయ భవనం శిలాఫలకం ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే లోకం నాగమాధవి, తదితరులు

పూసపాటిరేగ: సచివాలయ వ్యవస్థతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పతివాడ గ్రామంలో రూ. 43.50 లక్షలతో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని ఎమ్మెల్యే లోకం నాగమాధవి, ఎమ్మెల్సీ సురేష్‌బాబుతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సచివాలయ వ్యవస్థ పటిష్టం అయినప్పుడే గ్రామాలలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. గ్రామాలలో క్షేత్రస్థాయి సమస్యలను గుర్తించి పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలన్నారు. ఎన్నికలలో కొన్ని పార్టీలు గెలవడం, కొన్ని పార్టీలు ఓడిపోవడం సహజమైనప్పటికీ .. అభివృద్ధి అనేది పార్టీలకతీతంగా జరగాలని సూచించారు. జెడ్పీ నిధులతో గ్రామంలో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి మాట్లాడుతూ.. పతివాడ సచివాలయం పరిధిలో అభివృద్ధి పనులకు ఉపాధి నిధులు రూ. 30 లక్షలకు పైగా మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామాల పరిధిలో మూతపడిన మినరల్ వాటర్ ప్లాంట్లను తెరిపించి తాగునీరు సరఫరాకు కృషి చేస్తామన్నారు. చినపతివాడ సమీపంలో గల గెడ్డ వల్ల భూగర్భజలాలు ఉప్పుగా మారడంతో తాగునీటి సమస్యలు ఎదుర్కొంటున్నామని గ్రామానికి చెందిన పలువురు మహిళలు ఎమ్మెల్యే మాధవి దృష్టికి తీసుకువచ్చారు. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ వెంటనే సమస్య పరిష్కారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, తహసీల్దార్ తాడ్డి గోవింద, ఎంపీడీఓ ఎం.రాధిక, మండల వ్యవసాయ అధికారి కె. నీలిమ, పీఆర్ డీఈ శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు బాలా అప్పలరాజు, కోట్ల రఘు, పతివాడ శ్రీనివాసరావు, మహంతి జనార్ధనరావు, బర్రి నూకరాజు, నక్కాన రమణ, పతివాడ సూరిబాబు, రైతు సాయికుమార్, బాబు, గుజ్జు సురేష్‌రెడ్డి, పడాల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన ప్రజలు

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి..



భోగాపురం: రెవెన్యూ గ్రామ సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్ సురేష్



నెల్లిమర్ల రూరల్: సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ సుదర్శనరావు

• తహసీల్దార్ సురేష్

భోగాపురం: మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో రెవెన్యూ అధికారులు నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకుని, తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తహసీల్దార్ ఎం. సురేష్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి పలు సమస్యలపై వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ ముదికేశ్వరరావు, సర్పంచ్ ఉడికల అప్పయ్యమ్మ, గ్రామ పెద్దలు కొమ్మూరు సుభోషణరావు, సుందర హరీష్, పడాల శ్రీనివాసరావు, అడప ప్రసాద్, ఆళ్ల శ్రీనివాసరావు, గుండపు నానాజీ, సూరిబాబు, రెవిన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు..

నెల్లిమర్ల రూరల్: గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికే సదస్సులు నిర్వహిస్తున్నామని తహసీల్దార్ సుదర్శనరావు అన్నారు. మండలంలోని అలుగోలు సచివాలయంలో రెవెన్యూ సదస్సు నిర్వహించి, రైతుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సారిక వైకుంఠం నాయుడు, సర్పంచ్ అలుగోలు బంగారమ్మ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నెల్లిమర్ల: నగర పంచాయతీ పరిధి జరజాపుపేటలోని 18 వార్డు శాంతినగర్ వీధికి చెందిన సీఆర్పీఎఫ్ జవాన్ కాళ్ల మోహనరావు కుటుంబానికి మాజీ సైనికులు, సైనికులు కలిపి రూ. 30 వేల ఆర్థిక సహాయం సోమవారం అందజేశారు. మోహనరావు ఇటీవల సెలవుపై స్వగ్రామానికి వచ్చి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు గ్రామానికి చెందిన మాజీ సైనికులు, సైనికులు మోహనరావు పెద్ద కర్మ సందర్భంగా కుటుంబ సభ్యులకు ఈ మొత్తాన్ని అందజేశారు. కార్యక్రమంలో పలువురు మాజీ సైనికులు, సైనిక ఉద్యోగులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న సైనికులు

ఒకేషనల్ విద్యతో ఉపాధి..



ఒకేషనల్ విద్య ద్వారా విదార్థులు ఉపాధి అవకాశాలు పొందుతారని ప్రిన్సిపాల్ పార్వతి అన్నారు. భోగాపురం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పార్వతి ఆధ్వర్యంలో విద్యార్థులు మండలంలోని చెరుకుపల్లి అవంతి కళాశాలలోని ఐటీ, ఆటోమోటివ్ సెంటర్‌లను సోమవారం సదర్శించారు. ఈ సందర్భంగా ఐటీ ట్రెనర్ జ్యోతిలక్ష్మి, ఆటోమోటివ్ ట్రెనర్ చిరంజీవి విద్యార్థులకు కంప్యూటర్స్, వాహనాల విడి భాగాల పనితీరుపై అవగాహన కల్పించారు. – భోగాపురం

కదంతొక్కిన విద్యార్థులు..



విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీహెచ్. వెంకటేష్ అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి జాతీయ రహదారి వరకు విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలన్నారు. అలాగే జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలని సూచించారు. అనంతరం 11 మందితో కూడిన ఎస్ఎఫ్ఐ నూతన మండల విద్యా కమిటీ ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్, కె. జగదీష్, తదితరులు పాల్గొన్నారు. – పూసపాటిరేగ

ధనుర్మాస ఉత్సవాల్లో పాల్గొనండి

• వేంకటేశ్వర ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ సూర్యభగవాన్



ధనుర్మాస ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

విజయనగరం టౌన్: పట్టణంలోని తోటపాలెం బాలాజీనగర్‌లో ఉన్న వేంకటేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం ఊంజల్ సేవతో పాటు సహ ప్రదీపాలంకరణ నిర్వహించారు. మార్గశిర పౌర్ణమి పురస్కరించుకుని ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వారిని ఊయల్లో ఉంచి ఆలయ ప్రధానార్చకులు ఫణిహారం రంగాచార్యులు, టీపీ రాధాకృష్ణమాచార్యులు, భాస్కరాచార్యులు, పాలకవర్గ సభ్యులు, భక్తుల సమక్షంలో ఊంజల్ సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎంవీఎస్.సూర్యభగవాన్ మాట్లాడుతూ.. ధనుర్మాస వేడుకల్లో భాగంగా ఆలయంలో నెల రోజుల పాటు నిర్వహించే వివిధ విశేష పూజా కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. భోగీ రోజున జరిగే గోదా రంగనాథుల కల్యాణంతో ధనుర్మాస ఉత్సవాలు ముగుస్తాయన్నారు. నెల రోజుల పాటు ఆలయ ఆవరణలో తిరుప్పావై పఠనం జరుగుతుందని, భక్తులందరూ పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా ధనుర్మాస ఉత్సవాల కారపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ కార్యదర్శి కె.రమణాజీ, ప్రతినిధులు విజయకుమార్, నరసింహమూర్తి, భీమ్‌సింగ్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

భద్రతా నియమాలు పాటించాలి

భోగాపురం: వాహదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని భోగాపురం సీఐ ఎన్‌వీ ప్రభాకర్ అన్నారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చలికాలం పొగమంచు కారణంగా ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశాలు ఉన్నందున వాహనదారులు పరిమిత వేగంతో ప్రయాణించాలని సూచించారు. కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్.. బైకులు నడిపే వారు హెల్మెట్‌లను తప్పనిసరిగా ధరించాలన్నారు.

సమన్వయంతోనే అభివృద్ధి

• ఎంపీపీ ఉప్పాడ అనూషారెడ్డి



మాట్లాడుతున్న ఎంపీపీ ఉప్పాడ అనూషారెడ్డి

భోగాపురం: ప్రజాప్రతినిధులు, మండలస్థాయి అధికారుల సమన్వయంతోనే గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందుతాయని ఎంపీపీ ఉప్పాడ అనూషారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అనూషారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీల అభివృద్ధిపై మండలంలోని ఉన్న సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి ఎంపీడీఓ కిషోర్‌కుమార్ అధ్యక్షతన శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీల అభివృద్ధిలో సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, మండలస్థాయి అధికారులదే కీలకపాత్ర అన్నారు. కార్యక్రమంలో ఈటీసీ రిసోర్స్‌పర్సన్ పద్మ (సామర్లకోట), ఈఓపీఆర్‌డీ గాయత్రి, గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



డెంకాడ: శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు

స్థిరమైన లక్ష్యాలు ఏర్పరచుకోవాలి..

డెంకాడ: స్థానిక సంస్థలు స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు అన్నారు. మండల పరిషత్, వెలుగు, ఎంఈఓ కార్యాలయాల్లో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, తదితర విభాగాలకు చెందిన వారికి లోకలైజేషన్ ఆఫ్ సస్టెయినబుల్ డవలప్‌మెంట్ గోల్ పేరిట శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ వాసుదేవరావు మాట్లాడుతూ.. స్థానిక సంస్థలు మంచి లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని సొంత శక్తిపై అభివృద్ధి చెందే విధంగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భవానీ, ఈఓపీఆర్డీ శ్రీనివాస్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు చెల్లించకుంటే పనులు నిలిపివేస్తాం..

• కార్పొరేషన్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్



కార్పొరేషన్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

విజయనగరం: కార్పొరేషన్ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించకుంటే పనులు నిలిపివేస్తామని ది విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ మేరకు అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు సభ్యులు కమిషనర్ నల్లనయ్యను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. 18 నెలలుగా చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపులు జరగకపోవడంతో కాంట్రాక్టర్లు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని అసోసియేషన్ అధ్యక్షుడు బి.బంగార్రాజు తెలిపారు. ఇప్పటికే విడుదలైన 15వ ఆర్థిక సంఘం నిధులు అందరికీ సమ ప్రాతిపదికన పెండింగ్ బిల్లుల్లో జమ చేయాలని కోరారు. పెండింగ్ బిల్లులు చెల్లించకుంటే అభివృద్ధి పనులు చేపట్టబోమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఎం.లింగారావు, పి.అశోక్, ఉపాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

చెడు అలవాట్లకు దూరం



మాట్లాడుతున్న ఎస్సై గణేష్

నెల్లిమర్ల: విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఎస్సై బి. గణేష్ సూచించారు. పట్టణంలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ మత్స్యకార బాలుర గురుకుల పాఠశాలలో సోమవారం సంకల్పం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. పాఠశాల దశ నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ కె. ఈశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

రహదారి పనులు త్వరగా పూర్తి చేయండి

• ఎమ్మెల్యే లోకం నాగమాధవి



రహదారి పనులపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే లోకం నాగమాధవి

నెల్లిమర్ల రూరల్: పవిత్ర పుణ్య క్షేత్రం రామతీర్థంలో గిరి ప్రదక్షిణ రహదారిని త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే లోకం నాగమాధవి ఆదేశించారు. రామతీర్థంలో జరుగుతున్న గిరి ప్రదక్షిణ రహదారి నిర్మాణ పనులను సోమవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఏటా ముక్కోటి ఏకాదశి రోజున గిరి ప్రదక్షిణ అంగరంగ వైభవంగా జరుగుతుందన్నారు. రహదారి సౌకర్యం లేకపోవడంతో కాలినడకన వెళ్లే వేలాది మంది భక్తులు అవస్థలు పడుతున్నారని చెప్పారు. ఈ పరిస్థితుల్లో రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని.. ముక్కోటి ఏకాదశి నాటికి పనులు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో నాయకులు చనమల్లు వెంకటరమణ, యడ్ల గోవింద, కరుమజ్జి గోవింద, నాకోట్ల పైడిరాజు, అల్తి రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.